


**వనం నాగయ్య, కెరటం న్యూస్**

తెలంగాణ కేబుల్ టీవీ రంగానికి సంబంధించిన పలు సమస్యల పరిష్కారం కోసం నేడు మధ్యాహ్నం 2.00 గంటల నుండిసాయంత్రం 5.00 గంటల వరకు బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్ హైదరాబాద్ వేదికగా రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ప్రధానంగా జర్నలిస్టులు, కేబుల్ టీవీ నిర్వాహకులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై ఈ రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే 'కేబుల్ టీవీ రంగానికి న్యాయం–అక్రిడిటేషన్ హక్కుల సాధన కోసం..' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. రౌండ్ టేబుల్ సమావేశం ప్రధాన ఉద్దేశం ప్రకారం.. తెలంగాణ రాష్ట్రంలోని కేబుల్ టీవీ ఛానళ్లలో పనిచేస్తున్న జర్నలిస్టులు, కేబుల్ టీవీ నిర్వాహకులు, ఎంఎస్‌వోలు, సీఈఓలు మరియు మీడియా ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరుకానున్నారు. ఈ సందర్భంగా కేబుల్ టీవీ రంగానికి సంబంధించిన పలు కీలక సమస్యలు, అక్రిడిటేషన్ అంశాలు, సాంకేతిక మార్పుల నేపథ్యంలో జర్నలిస్టుల హక్కుల పరిరక్షణపై చర్చించేందుకు రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు.

**ప్రధాన డిమాండ్లు**

1 కేబుల్ టీవీ ఛానళ్లలో పనిచేస్తున్న ప్రతి నియోజకవర్గ జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు మంజూరు చేయాలి.

2 డిజిటల్ సాంకేతికత అభివృద్ధితో కేబుల్ టీవీ వ్యవస్థల్లో వస్తున్న మార్పులను పరిగణనలోకి తీసుకుని, సంబంధిత అధికారుల మార్గదర్శకాల మేరకు కేబుల్ టీవీ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ సౌకర్యం కల్పించాలి.

3 రాష్ట్ర అక్రిడిటేషన్ కమిటీలో కేబుల్ టీవీ రంగానికి ప్రాతినిధ్యం కల్పించాలి. ప్రతి జిల్లాలో కేబుల్ టీవీ ప్రతినిధిని అక్రిడిటేషన్ కమిటీ సభ్యునిగా నియమించాలి.

**సమావేశ ముఖ్య అతిథులు**

కె శ్రీనివాస్ రెడ్డి (చైర్మన్, ప్రెస్ అకాడమీ) కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్యే పాశం యాదగిరి (జేఏసీ, గౌరవ సలహాదారు) విరాహత్ అలీ (అక్రిడేషన్ కమిటీ సభ్యులు) మారుతి సాగర్ (అక్రిడేషన్ కమిటీ సభ్యులు) అనంచిన్ని వెంకటేశ్వరరావు (టిజేఎస్ఎస్, రాష్ట్ర అధ్యక్షులు), మామిడి సోమయ్య (టిడబ్ల్యూజెఎఫ్, రాష్ట్ర అధ్యక్షులు) కె. కోటేశ్వరరావు ( ఏఐడబ్ల్యూజెఏ జాతీయ అధ్యక్షుడు), సిహెచ్ అనంతం (జేఏసీ, సలహాదారుడు), కోలా కిషోర్ బతుకమ్మ టీవీ సీఈవో శుభోదయ, ఎస్ఎస్ఎల్‌సీ, ఎంఎస్ఓ, సీనియర్ జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు ఈ సమా వేశానికి హాజరవుతారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి కేబుల్ టీవీ యాజమాన్యం తమ ఛానళ్లలో పనిచేస్తున్న జర్నలిస్టులను తప్పనిసరిగా ఈ సదస్సుకు పంపించి, కేబుల్ టీవీ రంగ భవిష్యత్తు, జర్నలిస్టుల హక్కులు, అక్రిడిటేషన్ అంశాలపై జరిగే చర్చల్లో పాల్గొనవలసిందిగా కోరారు. లంచ్ అనంతరం మధ్యాహ్నం 1 గంటకు రౌండ్ టేబుల్ సమావేశం ప్రారంభమవుతుందని నిర్వాహకులు తెలియజేశారు.